DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 14-02-2026

## ములుగు మున్సిపాలిటీ పీఠం
# కాంగ్రెస్ పార్టీ కైవసం

- సంతోషం వ్యక్తం చేసిన
- రాష్ట్ర మంత్రి సీతక్క

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో

ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు జరగగా ఈ రోజు ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 12 మంది గెలవడం చాలా సంతోషంగా ఉందని నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

3





# అడవితల్లి ఒడిలో
# అక్షర వెలుగులు

- ఇవ్వాళ పిల్లలు కాదు... వీళ్ళు పిడుగులు
- తక్కెళ్లపాడు గూడెల్లో ప్రత్యేక బడులు ఏర్పాటు

2

దట్టమైన అడవుల మధ్యలో.. ప్రకృతితో పోరాడుతూ జీవనం సాగిస్తున్న గొత్తెకోయ గిరిజన కుటుంబాల పిల్లలు ఇప్పుడు అక్షరజ్ఞానంతో కొత్త వెలుగులు రాస్తున్నారు.ఏళ్ల క్రితం పొరుగున ఉన్న ఛత్తీస్గర్ రాష్ట్రంలోని సూక్మా జిల్లా ,కుంట , బీజాపూర్ జిల్లా ప్రాంతాల నుండి వందలాది గొత్తెకోయ కుటుంబాలు బతుకుదెరువు కోసం ములుగు జిల్లా అడవులకు వలస వచ్చాయి. కటిక చీకట్లో, వాగునీటితో జీవనం... చదువు అనే ఆశ లేకుండా పెరుగుతున్న చిన్నారుల పరిస్థితి హృదయ విదారకం.

ఏటూరునాగారం క్రైం,ఫిబ్రవరి 13,(డిడి 9 వార్త )

### అక్షరాలు మాత్రమే కాదు.. ఆశయాలను కూడా నేర్చుకుంటున్నారు

## మధిర మున్సిపల్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ జయకేతనం



3

- 18 వార్డుల్లో హస్తం అభ్యర్థులు ప్రభంజనం
- 3 వార్డులలో కాంగ్రెస్ టిడిపి కుటమి
- ఒకటే వార్డుకు పరిమితం అయిన బీఆర్ఎస్ కూటమి



### తుమ్మలను కలిసిన
# గుమ్మడి నరసయ్య...

3

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

### శివరాత్రి వేడుకలకు
# శివాలయం సిద్ధం



9

- ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కోలగ నరేష్ రెడ్డి దంపతులు
- వేడుకలకు పెద్ద ఎత్తున ముస్తాబౌతోంది



# అడవితల్లి ఒడిలో అక్షర వెలుగులు

**ఏటూరునాగారం క్రైం,ఫిబ్రవరి 13,(డిడి 9 వార్త )**

దట్టమైన అడవుల మధ్యలో...

ప్రకృతితో పోరాడుతూ జీవనం సాగిస్తున్న గొత్తెకోయ గిరిజన కుటుంబాల పిల్లలు ఇప్పుడు అక్షరజ్ఞానంతో కొత్త వెలుగులు రాస్తున్నారు.

ఏళ్ల క్రితం పొరుగున ఉన్న ఛత్తీస్గర్ రాష్ట్రంలోని సూక్మా జిల్లా ,కుంట , బీజాపూర్ జిల్లా ప్రాంతాల నుండి వందలాది గొత్తెకోయ కుటుంబాలు బతుకుదెరువు కోసం ములుగు జిల్లా అడవులకు వలస వచ్చాయి. కటిక చీకట్లో, వాగునీటితో జీవనం... చదువు అనే ఆశ లేకుండా పెరుగుతున్న చిన్నారుల పరిస్థితి హృదయ విదారకం.

అయితే ఇప్పుడు పరిస్థితి మారుతోంది.






జిల్లా ఎస్పీ శబరీష్ పట్టుదలతో, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సేవలతో జలగలంచ, మొండ్యాలతోగు, నార్లాపురం సమీపంలోని తక్కెళ్లపాడు గూడెల్లో ప్రత్యేక బడులు ఏర్పాటు చేశారు. ఏడాది కాలంగా ఈ బడులు నడుస్తూ గొత్తెకోయ పిల్లలకు అక్షర బాటలు వేస్తున్నాయి.

తాడ్వాయి మండల ఎంఈఓ గడ్డి శ్రీనివాస్, కొటెం రవితో కలిసి ఆ బడులను సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యా వాలంటీర్లు అంకితభావంతో బోధన చేస్తున్నారు.

ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు చదువుతున్న ఈ చిన్నారులు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో అద్భుత ప్రతిభ చూపిస్తున్నారు. అక్షరాలు మాత్రమే కాదు... ఆశయాలను కూడా నేర్చుకుంటున్నారు.

“ఇవ్వాళ పిల్లలు కాదు... వీళ్ళు పిడుగులు” అని అధికారులు అభినందిస్తున్నారు. అడవుల్లో ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా, చదువుపై ఇంత ఆసక్తి చూపించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. గ్రామాల్లో అన్ని సౌకర్యాలు ఉన్నా చదువులో వెనుకబడే పిల్లలు ఉన్న సమయంలో, ఈ గొత్తెకోయ బిడ్డల పట్టుదల నిజంగా ఆదర్శం.

ఈ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటే — గిరిజన అభివృద్ధికి కృషి చేస్తున్న సీతక్క లక్ష్యం నెరవేరినట్టే. అలాగే ఎస్పీ శబరీష్ ఆశయానికి సార్థకత కలుగుతుంది.

# ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల వివరాలు

- **గెలిచినవారు వీరే**
- **కాంగ్రెస్ 12, టిఆర్ఎస్ 5, బిజెపి 1, స్వతంత్రులు 2**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లాలో కొత్తగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఉదయం నుండి లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగా అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. సాయంత్రం నాటికి ఎన్నికల ఫలితాలు పూర్తిగా తెలవడంతో గెలిచిన వారి కి ధ్రువీకరణ పత్రాలు అందజేశా రు. మెజార్టీ వార్డులు కాంగ్రెస్ పార్టీ 12, గెలుపొందగా, టిఆర్ఎస్ 5 వార్డులు, బిజెపి 1, స్వతంత్రులు ఇద్దరు గెలుపొందారు.

1వ, వార్డు ఎస్టీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలోత్ పద్మ విజయం సాధించారు.

2వ, వార్డు ఎస్ సి జనరల్ రిజర్వేషన్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కోగిల లక్ష్మీ విజయం సాధించారు.

3వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత యాసం విజయం సాధించారు.




4వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటోజు పావని విజయం సాధించారు.

5వ వార్డు ఎస్ సి మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగ్గిళ్ళ దివ్య విజయం సాధించారు.

6వ వార్డు బి సి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతనిప్పుల చంద్రకళ విజయం సాధించారు.

7వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని సునీత విజయం సాధించారు.

8వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లో నల్లెల స్వాతి విజయం సాధించారు.

9వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి గంద్రకోట వాణి విజయం సాధించారు.

10వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజ్జెల సుష్మిత విజయం సాధించారు.

11వ వార్డు బి సి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేశట్టి నవీన్ విజయం సాధించారు.

12వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు విజయం సాధించారు.

13వ వార్డు ఎస్ సి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిలువేరు సాంబయ్య విజయం సాధించారు.

14వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆసియా షాహిన్ విజయం సాధించారు.

15 వార్డు బి సి మహిళ రిజర్వేషన్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ విజయం సాధించారు.

16 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ విజయం సాధించారు.

17 వార్డు బి సి జనరల్ రిజర్వేషన్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారత్ కుమార్ గోనెల విజయం సాధించారు.

18 వార్డు బి సి విమెన్ రిజర్వేషన్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష విజయం సాధించారు.

19 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓం ప్రకాష్ విజయం సాధించారు.

20 వార్డు ఎస్ టి జనరల్ రిజర్వేషన్ లో బి జె పి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ విజయం సాధించారు.

# మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం

- **18 వార్డుల్లో హస్తం అభ్యర్థులు ప్రభంజనం**
- **3 వార్డులలో కాంగ్రెస్ టిడిపి కుటమి**
- **ఒకటే వార్డుకు పరిమితం అయిన బీఆర్ఎస్ కూటమి**
- **బీజేపీ క్లీన్ అవుట్...**
- **ఫలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యూహం**
- **10ఏండ్ల తరువాత మధిర మున్సిపాలిటీపై మూడు రంగుల జెండా రెపరెపలు**



**మధిర ఆర్సి న్యూస్,ఫిబ్రవరి 13, (డీడీ9 వార్త):**
పట్టు వదలని విక్రమార్కుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయ్యింది.మధిర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని పట్టు బట్టి ఓవైపు పార్టీ శ్రేణులను కదిలించారు,పోరాట స్ఫూర్తిని నింపారు.మరోవైపు రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా మధిర అభివృద్ధికి చేస్తున్న కృషిని ఓటర్లకు తానే స్వయంగా వివరించి వారి మనసు గెలిచి ఘన విజయం సాధించారు.అన్ని తానై ముందుకు నడిచిన భట్టి విక్రమార్క తిరుగులేని ప్రజా నాయకుడని,తాను ఓ క్యాడర్ లీడర్ అని మరోసారి నిరూపించుకున్నారు. భట్టి విక్రమార్క ఏ పని చేసినా పద్ధతి ప్రకారం చేస్తారు, ఫలితం సాధిస్తారని మరోసారి స్పష్టమైంది. గత పది సంవత్సరాలు మన పార్టీ అధికారంలో లేదు, మున్సిపాలిటీ కూడా మన చేతిలో లేదు. ఆ పార్టీ అభివృద్ధి నిధులు కూడా మంజూరు చేయలేదు. ఈ సమయంలో మధిర ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ బోర్డుపై ఒత్తిడి తెచ్చి పనులు చేయించడం సాధ్యం కాని పని. అయినా విజ్ఞుడైన,ప్రజాస్వామ్యవాది భట్టి విక్రమార్క మౌనంగా భరించారు.తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. డిప్యూటీ సీఎంగా ఆర్థిక, విద్యుత్తు మరియు ప్రణాళికా శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేతికి వచ్చాయి. ఇదే అదునుగా తనను వరుసగా ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిపించిన మధిర ప్రజల రుణం తీర్చుకునే అవకాశం దక్కిందని భావించిన డిప్యూటీ సీఎం తన ఏళ్ల నాటికలను సాకారం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపారు. రాజకీయ పొత్తులు, కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ప్రచారం, అభివృద్ధి ఎత్తుగడ —— ప్రతి అంశంలో అనుకున్నట్టు ముందుకు వెళ్లి అద్భుత విజయాన్ని ప్రజానాయకుడు మన భట్టి విక్రమార్క అందిపుచ్చుకున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ, నిత్యం విమర్శలతో విషం చిమ్మే విపక్షాలను పల్లెత్తు మాట అనకుండా, చిన్న అల్లరి లేకుండా, అదరక, బెదరక తాను నమ్మిన పద్ధతుల్లో ముందుకెళ్లి భట్టి భేష్ అనిపించుకున్నారు. మధిర మున్సిపాలిటీలో ఏ పార్టీ బలం ఎంతో వాస్తవంగా వివరించి టీడీపీతో కూటమిగా బరిలో దిగారు.22 వార్డుల్లో టీడీపీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థులు మూడు వార్డుల్లో పోటీలో నిలవగా, మిగిలిన 19 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు.తన గెలుపు కోసం పార్టీ నేతలు, కార్యకర్తలు ఏ విధంగా శ్రమిస్తారో,అంతకుమించి మున్సిపాలిటీలో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపునకు డిప్యూటీ సీఎం శ్రమించి గొప్ప స్ఫూర్తిని నింపి తాను నిజమైన నాయకుడని నిరూపించుకున్నారు. తన బలం,బలహీనత కాంగ్రెస్ శ్రేణులేనని నమ్మి వారికి బాధ్యతలు అప్పగించి నిత్యం పర్యవేక్షించారు. వారు క్షేత్రస్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలను దిశానిర్దేశం చేస్తూ ముందుకు నడిపించారు.పోటీ చేసిన అభ్యర్థులను కంటికి పాపలా కాపాడుకున్నారు. మరోవైపు స్వయంగా తానే ప్రచార రంగంలోకి దిగారు. ఎన్నికల ముందు నిర్వహించిన భారీ ర్యాలీతోనే మధిర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని తేలింది. తాను డిప్యూటీ సీఎం —— చిన్న మున్సిపాలిటీలో ప్రచారం చేయడం అవసరమా? అనే బేసిజం లేకుండా వార్డుల వారీగా ప్రచారంలోకి దిగారు. రాబోయే 50 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా మధిర పట్టణాన్ని తాను ఎలా అభివృద్ధి చేయబోతున్నానో అనే విషయాన్ని కళ్లకు కట్టినట్టు వివరించి ఓటర్లను మెప్పించారు. స్వచ్ఛమైన, సుందరమైన మధిర కోసం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్తు, వరద నీటి ఇబ్బంది లేకుండా వైరా నదికి అడ్డంగా కరకట్ట, మధిర పట్టణ విస్తరణకు హైదరాబాద్ తరహాలో ఔటర్ రింగ్ రోడ్ వంటి పనులకు అనుమతులు సాధించి వేగంగా పనులు చేపడుతున్న తీరును వివరించారు. గత కొన్ని నెలలుగా మధిర మున్సిపాలిటీపై విపక్షాలు చిమ్ముతున్న విషాన్ని తన రెండు రోజుల ప్రచారంతో డిప్యూటీ సీఎం తిప్పికొట్టారు, మధిర పట్టణ ప్రజల మనసులు గెలిచారు. విక్రమార్కుని వ్యూహం ఫలించింది. రికార్డులు తారుమారు అయ్యాయి. మధిర మున్సిపాలిటీనీ కాంగ్రెస్ కూటమి ఏకపక్షంగా గెలుచుకొని విజయదుందుభి మోగించింది. మధిర మొత్తం "జయహో భట్టి విక్రమార్క" అంటూ నినదించింది.

మధిర మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 22 వార్డులున్న ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 18, కాంగ్రెస్ కూటమి 3 స్థానాలను గెలుచుకుని క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కేవలం ఒకే ఒక్క స్థానానికే పరిమితమైంది.



# ములుగు మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం

- **సంతోషం వ్యక్తం చేసిన**
- **రాష్ట్ర మంత్రి సీతక్క**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు జరగగా ఈ రోజు ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 12 మంది గెలవడం చాలా సంతోషంగా ఉందని ములుగు మున్సిపాలిటీలో మొట్ట మొదటి పీఠం కాంగ్రెస్ పార్టీ దక్కించుకునేలా చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

వార్డులవారిగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు
1వ వార్డు అలోత్ పద్మ దేవ్
3వ వార్డు యాసం వసంత రవికుమార్
4వ వార్డు గుంటొజు పావని నిరంజన్ చారి
5వ వార్డు గుగ్గిళ్ళ దివ్య సుజన్
6వ వార్డు చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి
8వ వార్డు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్
10వ వార్డు గజ్జెల సుస్మిత
11వ వార్డు కేశెట్టి నవీన్
13వ వార్డు సిలువేరు సాంబయ్య
14వ వార్డు ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా
16వ వార్డు ఎండీ కుతుబుద్ధిన్
19వ వార్డు పొదల ఓంప్రకాష్

కు మంత్రి సీతక్క కండువా కప్పి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కష్ట ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు,యూత్ నాయకులకు, ఇంచార్జీలకు,మండలాల అధ్యక్షులకు,మహిళా నాయకులకు సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు జిల్లా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలను కలిసిన గుమ్మడి నరసయ్య...

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 13 (డిడి 9వార్త)**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి లోని మంత్రి నివాసానికి వచ్చారు .ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా చర్చించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలతో పాటు పలు ప్రజా సమస్యలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే గుమ్మడి నరసయ్య, మంత్రి తుమ్మల నివాసానికి రావడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఫోట్రు రంగారావు, పైడి వెంకటేశ్వరరావు, కె.వి సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ సెక్టార్ రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గుంటూరుపల్లి,రామమాను జాపూర్,చెంచు కాలనీ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న ప్రీ స్కూల్ పిల్లలకు శుక్రవారం యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామనుజా పూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రావుల రవి హాజరై చిన్నారులకు యూనిఫామ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల టీచర్ రజిత,అంగన్ వాడీ టీచర్లు నాగుల వరలక్ష్మి,ఎనగందుల సునీత,కట్ల పూజారాణి,ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిడిపి అభ్యర్థుల ఘనవిజయం

- **మధిర పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కంకణం కట్టుకున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టివిక్రమార్క సంకల్పానికి జేజేలు కొట్టిన మధిర ఓటర్ దేవుళ్లు..**
- **ఇది భట్టి విజయం- ప్రజావిజయం ...**
- **మధిర చరిత్రలో ఎరుగని ప్రభంజనం**
- **టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

**మధిర ఆర్సి న్యూస్,ఫిబ్రవరి 13,(డీడీ9 వార్త):**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌టిడిపి కూటమి పోటీచేసిన 22 స్థానాల్లో ఒకటి మినహా 21 స్థానాల్లో గెలుపొందటం చారిత్రాత్మక విజయమని ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా, మధిర పట్టణాభివృద్ధి కి భట్టి విక్రమార్క చేస్తున్న కృషికి మధిర ఓటర్లు పట్టంకట్టి, ఏకపక్ష గెలుపును అందించారని రామనాథం పేర్కొన్నారు. కాంగ్రెస్‌టిడిపి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన నాయకులకు, కష్టపడ్డ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపి, పట్టణ అభివృద్ధి లో శక్తివంచన లేకుండా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎన్నికల్లో గెలిచిన టిడిపి అభ్యర్థులు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు (బాబు) (16వ వార్డు), ములకలపల్లి వినయ్ (17),బోడేపూడి రేవతి(10) ఇళ్లకు వెళ్లి అభినందించారు.

ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ చెరుకూరి కృష్ణారావు,గడ్డం రమేష్, వట్టికొండ రామమోహన్ రావు,వాసిరెడ్డి ఉపేంద్ర యితర టిడిపి నాయకులు,కార్యకర్తలు డాక్టర్ రామనాథం వెంట ఉన్నారు.

# KGBV కీ ఇన్ఫోసిస్ ద్వారా కంప్యూటర్ల బహుకరణ

**జనగామ ఫిబ్రవరి 13(డిడి 9వార్త)**

జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం,ఖిలా షాపురం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (KGBV) కు ఇన్ఫోసిస్ సంస్థ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమం ద్వారా 4 కంప్యూటర్లు బహుకరించబడినాయి. పాఠశాలలో కంప్యూటర్ల అవసరాన్ని గుర్తించిన జిల్లా బాలికా విద్యా అభివృద్ధి అధికారి (GCDO) శ్రీమతి గౌసియా బేగం చొరవతో, మిత్రులు బీ.శ్రీనివాస్ ద్వారా ఇన్ఫోసిస్ సీనియర్ మేనేజర్ రాపాక స్వాతి సంప్రదించి, ఇన్ఫోసిస్ సుధామూర్తి ఫౌండేషన్‌కు గత నెలలో అభ్యర్థన పంపించగా, దానిని సానుకూలంగా పరిశీలించి 4 కంప్యూటర్లను మంజూరు చేశారు. కంప్యూటర్ల అందజేత కార్యక్రమం KGBV స్పెషల్ ఆఫీసర్ హేమలత అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ మేనేజర్ రాపాక స్వాతి మరియు CSR కోఆర్డినేటర్ రాపాక నాగరాజు పాల్గొని పాఠశాలకు కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ప్రతినిధులు మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో కంప్యూటర్ విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యవసరమని తెలిపారు. గ్రామీణ బాలికలు కూడా పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. బాలికలు మరియు మహిళలు సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధిస్తే వారు ఆర్థికంగా స్వావలంబులై తమ కుటుంబాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దగలరని, ఇదే ఇన్ఫోసిస్ వ్యవస్థాపకురాలు సుధామూర్తి గారి ఆశయమని తెలిపారు. విద్యార్థులు ఈ కంప్యూటర్లను సమర్థవంతంగా ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన GCDO శ్రీమతి గౌసియా బేగం మాట్లాడుతూ, తమ అభ్యర్థనను గౌరవించి కంప్యూటర్లను మంజూరు చేసిన ఇన్ఫోసిస్ సంస్థకు, ముఖ్యంగా స్వాతి మరియు నాగరాజు కీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 9 KGBV లలో కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నప్పటికీ, చిల్పూర్, తరిగొప్పుల నూతన KGBV లలో మరియు రఘునాథపల్లి KGBV లో ల్యాబ్‌లు లేకపోవడంతో ఈ అభ్యర్థన చేయాల్సి వచ్చిందని వివరించారు. మిగిలిన రెండు KGBV లకు కూడా కంప్యూటర్లు అందజేస్తే విద్యార్థులు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ లెర్నింగ్ వేదికలను వినియోగించుకొని మరింత మెరుగైన అభ్యసన సాధించగలరని పేర్కొన్నారు. దీనికి ఇన్ఫోసిస్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, KGBV పాలకుర్తికి కూడా సహకరించేందుకు సిద్ధత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పజ్జూరి జయహరి, లయన్స్ కోఆర్డినేటర్ కృష్ణ జీవన్ బజాజ్ లయన్ మాశెట్టి సంతోష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ–కేవైసీ 10 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరి –పరమేశ్వర్



**జనగామ ఫిబ్రవరి 13 ( డిడి9 వార్త) బ్యూరో**

గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించేందుకు నీడిగొండ Telangana Grameena Bank ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ బ్యాంకు మేనజర్ మరియు అధికారులు ఖాతాదారులకు ఈ-కేవైసీ (eKYC)ను ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఖాతాల భద్రత, లావాదేవీలలో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఆధార్, పాన్, చిరునామా వంటి వివరాలను సమయానికి నవీకరించడం అత్యవసరమని తెలిపారు. కేవైసీ అప్డేట్ చేయకపోతే ఖాతా లావాదేవీలపై పరిమితులు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ ప్రీమియంతో లభించే జీవ, ప్రమాద బీమా పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించవచ్చని చెప్పారు. సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటీపీలు, లింకులు షేర్ చేయకూడదని, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు. మోసపూరిత కాల్స్‌కు గురైన వెంటనే బ్యాంకు అధికారులకు లేదా సంబంధిత హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇ కార్యక్రమం లో బ్యాంక్ అధికారులు కార్తీక్ ప్రమోద్, నవీన్, అదేవిధంగ ఖాతాదారులు బంద్ర వెంకటేష్ మాలరాజు విరోజు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జనగామ ప్రశాంతంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ ఫిబ్రవరి 13( డిడి9) వార్త**

శుక్రవారం జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు సరళి విజయవంతంగా ముగిసిందని *జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్*తెలిపారు.

స్టేషన్ఘన్పూర్ 18 వార్డులకు, జనగామ మున్సిపాలిటీ లో 30 వార్డులకు జరిగిన ఎన్నికలు, కౌంటింగ్ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు కృషిచేసిన జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు

అలాగే ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

జనగామ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు బీఈడీ కాలేజ్ హైదరాబాదు రోడ్డు లో అలాగే స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజ్ నందు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు

సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి ,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలాగే అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పర్యవేక్షణలో కౌంటింగ్ సరళి పారదర్శంగా , నిష్పక్షపాతంగా ముగిసింది

ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించుటకు జనగామ మున్సిపాలిటీలో 30 టేబుల్స్ అలాగే స్టేషన్ఘన్పూర్ లో 18 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ సూపర్వైజర్లను, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లను నియమించారు

ఓట్ల లెక్కింపు పూర్తి అయిన పిదప గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ఎన్నికైనట్లు ధ్రువ పత్రాలను అందించారు

కౌంటింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసి, డిసిపి రాజమహేంద్ర నాయక్ ఇతర ఉన్నత పోలీసు అధికారులు పర్యవేక్షించారు

ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినందున బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు

## వర్ధంతి సందర్భంగా జనగామ
# అమ్మ క్యాంటీన్ లో అన్న ప్రసాద వితరణ

**జనగామ ఫిబ్రవరి13(డిడి9) వార్త**

జనగామఈరోజు వరంగల్ నివాసి కీర్తిశేషులు ముత్యాల సువర్ణ జ్ఞాపకార్థం సందర్భంగా వారి కొడుకు కోడలు రవిశంకర్ సంధ్యారాణి గారు జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ , ముత్యాల సువర్ణ గారిని స్మరించుకుంటూ అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినందుకు కుటుంబ సభ్యులకి రవిశంకర్ సంధ్యారాణి గారికి అమ్మ పౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు ముత్యాల సువర్ణ గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు

ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు



పిలుపునిచ్చారు*

ఈ సేవా కార్యక్రమంలో తాడూరి సంతోష్ రాజ్ కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ ,, గుగులోతు ప్రభాకర్ బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, కొయ్యడ విశ్వ, , , తదితరులు పాల్గొన్నారు

# 15 వార్డుల వీరోచిత పోరాటం.. కార్యకర్తలకు నా సెల్యూట్!"

- **కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాజకీయాల్లో గెలుపోటములు కేవలం అంకెలు మాత్రమే.. కానీ మనం చేసిన పోరాటం ములుగు చరిత్రలో నిలిచిపోతుంది!" అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు గర్జించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ అధికారంలో ఉన్నామనే అహంకారంతో కాంగ్రెస్ నాయకులు ములుగును కైవసం చేసుకోవాలని చూశారు. పోలీసుల కాపలా, నోట్ల కట్టల ప్రలోభాల మధ్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేశారు. కానీ, వారి ధనబలం ముందు మన కార్యకర్తల ధైర్య బలం వెనకడుగు వేయలేదు."

* 5 వార్డుల గెలుపు ప్రజా విజయం: "అన్ని అడ్డంకులను దాటుకుని మన అభ్యర్థులు గెలిచిన ఈ 5 వార్డులు కాంగ్రెస్ పతనానికి నాంది. ప్రలోభాలకు లొంగకుండా గులాబీ జెండాను మోసిన ఓటర్లకు, గెలిచిన అభ్యర్థులకు ఆయన వందనాలు తెలిపారు.

* 15 మంది 'రణధీరులు': "ఓడిపోయిన 15 మంది అభ్యర్థులకు నేను చెబుతున్నాను.. మీరు ఓడిపోలేదు, ప్రత్యర్థుల కుట్రల వల్ల విజయం మనకు కొద్ది దూరంలో ఆగింది. మీరు నిఖార్సైన యుద్ధం చేశారు. ఆ 15 వార్డుల్లో ప్రజల గొంతుకగా నేను మీకు అండగా ఉంటాను."సోషల్ మీడియా సైన్యానికి జేజేలు: "అబద్ధపు ప్రచారాలను అడ్డుకుంటూ, మన అభివృద్ధిని చాటిచెప్పిన మన సోషల్ మీడియా వారియర్స్ కు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అక్షరాలు ప్రతిపక్షాల గుండెల్లో తూటాల్లా పేలాయి."



ఎవరో గెలిచారని కుంగిపోవద్దు.. ఎవరో గెలిపించారని విర్రవీగవద్దు. 5 వార్డుల నుంచి మన గళం వినిపిద్దాం, ఓడిన 15 చోట్ల మళ్ళీ బలం పుంజుకుందాం. గుర్తుంచుకోండి.. సింహం రెండు అడుగులు వెనక్కి వేసింది వేట కోసమే! ములుగు గడ్డపై గులాబీ జెండా మళ్ళీ రెపరెపలాడటం ఖాయమని లక్ష్మణ్ బాబు అన్నారు.

# ములుగు మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం బి.ఆర్.ఎస్ దే

- **మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,**
- **జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు**



**మంగపేట, ఫిబ్రవరి 13డీడీ 9వార్త**

ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికారికంగా అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నప్పటికీ, నైతిక విజయం మాత్రం బి.ఆర్.ఎస్ పార్టీకే దక్కిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మరియు ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం ములుగు పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. ముందుగా ములుగు మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను పక్కన పెట్టిందని ఆరోపించారు. డబ్బు సంచులు, అధికార బలం, బెదిరింపులతో రాజకీయాలు నడిపించిందని విమర్శించారు.

**"ప్రజల మనసులు గెలిచింది బి.ఆర్.ఎస్"**

అధికారికంగా కాంగ్రెస్ అధిక స్థానాలు గెలిచినా, బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 మంది అభ్యర్థులు విజయం సాధించడం గర్వకారణమని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. మరో 5 స్థానాల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ, కార్యకర్తలు అహర్నిశలు పోరాడి ప్రజల విశ్వాసం పొందారని చెప్పారు. "అప్రజాస్వామిక గెలుపు కాంగ్రెస్‌దైతే, నైతిక విజయం బి.ఆర్.ఎస్‌దే" అని వారు స్పష్టం చేశారు.

**ఓటర్లకు కృతజ్ఞతలు**

బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ములుగు ఓటరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ప్రలోభాలకు లొంగకుండా, అధికార పార్టీ ఒత్తిడులను తట్టుకుని పార్టీ జెండాను రెపరెపలాడించిన కౌన్సిలర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాజకీయ కుట్రలతో ఓడిపోయిన అభ్యర్థుల త్యాగాన్ని మరువలేమని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు హెచ్చరిక**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరిగితే ఊరుకోమని బి.ఆర్.ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రజలు అధికారాన్ని అభివృద్ధి కోసం ఇచ్చారని, అహంకారం కోసం కాదని పేర్కొన్నారు.

ములుగు పట్టణ అభివృద్ధి కోసం గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంగా ప్రకటించి వేసిన పునాదులను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**"ప్రజల పక్షాన నిరంతర పోరాటం"**

ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి తప్పును ప్రజల ముందుకు తీసుకువస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ములుగు గడ్డపై భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ములుగు పట్టణ గౌరవాన్ని, ప్రజల హక్కులను కాపాడటమే తమ తదుపరి లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీకి జడ్పీ హెచ్ఎస్ గూడూరు విద్యార్థి బి. రాకేష్ ఎంపిక

**పాలకుర్తి ఫిబ్రవరి 13(డిడి 9 వార్త)**



జిల్లా స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పాలకుర్తి మండలం గూడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి బి. రాకేష్ 9వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు ఈ రోజు నిర్వహించిన పోటీల్లో అతడు ప్రతిభాపాటవాలు ప్రదర్శించి జట్టును విజయపథంలో నడిపించాడు రాకేష్ సాధించిన ఈ విజయంతో పాఠశాలకి గర్వకారణమైంది. విద్యార్థి ఉత్తమ ప్రతిభను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. శైలజ, పాలకుర్తి మండల ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, జడ్పీ హెచ్ఎస్ గూడూరు పాఠశాల పీడీ చిట్యాల యాదగిరి, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు క్రీడల్లో విద్యార్థులు ముందుండాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గ్రామ ప్రజలు కూడా విద్యార్థి విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించార



## శనగకుంట గ్రామంలో అగ్ని ప్రమాదం – లక్ష రూపాయల ఆస్తి నష్టం

**మంగపేట, ఫిబ్రవరి 13డీడీ 9వార్త**

శనగకుంట గ్రామం, మంగపేట మండలం పరిధిలో అగ్ని ప్రమాదం సంభవించినది. ఈ ప్రమాదంలో ఇరుప అరుణ, భర్త హనుమంతుకి చెందిన నివాస గృహం పూర్తిగా దగ్ధమైంది. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ. 1,00,000/ (ఒక లక్ష రూపాయలు) వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిసినది. కాబట్టి సంబంధిత అధికారులను వెంటనే సంఘటన స్థలానికి పంపించి, స్థల పరిశీలన నిర్వహించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున తక్షణ ఆర్థిక సహాయం చేయయాలని కోరారు

## తెలంగాణలో మరో నవ శకానికి నాంది పలికిన రజక నాయకులు

రాష్ట్ర అధ్యక్షులు గోపి రాజక*

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రజా సేవలో రజక బిడ్డలు రాష్ట్రానికే ఆదర్శం కావాలి

మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టబోతున్న మన రజక సోదరులకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మరియు రాష్ట్ర కమిటీ తరపున హార్దిక శుభాకాంక్షలు

మల్లెపువ్వులాంటి స్వచ్ఛమైన సేవకు మారుపేరైన మన రజక బిడ్డలు, ఇప్పుడు పాలనలోనూ అదే నిజాయితీని, నిబద్ధతను చాటి చూపాలని ఆకాంక్షిస్తున్నాం. మీ గెలుపు కేవలం వ్యక్తిగతమే కాదు.. అది మన అందరి గెలుపుగా రాబోయే తరాలు నూతన నాయకత్వానికి ఒక గొప్ప స్ఫూర్తి! కావాలని గోపి రజక కోరారు.అవినీతిపై ఉక్కుపాదం మోపి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని మనస్ఫూర్తిగా నూతన కౌన్సిలర్లను కోరుకుంటున్నాము. మరొక్కసారి నూతన కౌన్సిలర్లకు మనస్ఫూర్తిగా అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం

# ప్రశాంతంగా ముగిసిన ములుగు

- **కొత్త మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు.**
- **కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :** ములుగు కొత్త మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బిదివాకర టి.ఎస్. తెలిపారు.

శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రి కళాశాల లో ములుగు కొత్త మున్సిపాల్టీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పరిశీలించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్స్లను నిర్దేశిత కౌంటింగ్ హాల్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, తోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు గంగాధర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు హాల్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలు కట్టి ఉంచారు. అనంతరం ఆయా అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పటిష్ట పోలీసు బందోబస్తు నియమించినట్లు పేర్కొన్నారు. గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

మొత్తం మూడు రౌండ్ లలో 20 వార్డుల ఫలితాలను అధికారులు వెల్లడించారు.

**ములుగు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు వివరాలు**

1వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ.పద్మ 270 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఏ.పద్మ 430
బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏ.శిరీష 11 ఓట్లు
బి జె పి అభ్యర్థి ఎం.చరిత 152 ఓట్లు
నోట 2 ఓట్లు
చెల్లని ఓట్లు 4
మొత్తం 599 ఓట్లు పోల్ అయ్యాయి.




**2వ వార్డు లో బి ఆర్ ఎస్ అభ్యర్థి కె లక్ష్మి 67 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు**

బి ఆర్ ఎస్ అభ్యర్థి కె.లక్ష్మీ 328
కాంగ్రెస్ అభ్యర్థి బి. మొగిలివ్ 261
బి జె పి అభ్యర్థి ఎన్.సంపత్ 06
సి పి యం పార్టీ అభ్యర్థి కి 04
నోట 02
చెల్లని ఓట్లు 10
మొత్తం 611 ఓట్లు పోల్ అయ్యాయి.

**3వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓ.వసంత 212 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ అభ్యర్థి ఓ.వసంత 340 ఓట్లు
బి ఆర్ ఎస్ అభ్యర్థి సుల్తాన్ 71 ఓట్లు
బి జె పి అభ్యర్థి జి.మాధవి 128 ఓట్లు
స్వతంత్ర అభ్యర్థి 38 ఓట్లు
నోట 4 ఓట్లు
చెల్లని ఓట్లు 10
మొత్తం 591 ఓట్లు పోల్ అయ్యాయి.

**4వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.పావని 67 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.పావని 311 ఓట్లు
బి జె పి అభ్యర్థి టి.సంధ్యారాణి 18 ఓట్లు
బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏ.స్వరూప 244 ఓట్లు
నోట 2 ఓట్లు
చెల్లని ఓట్లు 6
మొత్తం 581 ఓట్లు పోల్ అయ్యాయి.

**5వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.దివ్య 99 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.దివ్య 280 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కే.ప్రేమ 181 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి ఎన్.రాధిక 45 ఓట్లు
స్వతంత్ర అభ్యర్థి 38
నోట 2 ఓట్లు
చెల్లని 6 ఓట్లు
మొత్తం 552 ఓట్లు పోల్ అయ్యాయి.

**6వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ చంద్రకళ 8 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి.హెచ్ చంద్రకళ 246
బి జె పి పార్టీ అభ్యర్థి ఈ.రాకేష్ 238 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి యం.ఉమ 41 ఓట్లు
చెల్లని ఓట్లు 3
మొత్తం 528 ఓట్లు పోల్ అయ్యాయి.

**7వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.సునీత 62 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.సునీత 323 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.సుమలత 261 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి శివరామ్ 23 ఓట్లు
స్వతంత్ర అభ్యర్థి 4 ఓట్లు
నోట 2 ఓట్లు
చెల్లని ఓట్లు 4
మొత్తం 617 ఓట్లు పోల్ అయ్యాయి.

**రెండవ రౌండ్ ఫలితాల వివరాలు**

**8వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.స్వాతి 64 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.స్వాతి 291 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్.గీత 43 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి ఎన్.సునీత 227 ఓట్లు
స్వతంత్ర అభ్యర్థి 0
చెల్లని ఓట్లు 3
మొత్తం 564 ఓట్లు పోల్ అయ్యాయి.

**9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి వాణి 40 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

స్వతంత్ర అభ్యర్థి వాణి 224 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.శ్రావణి 184 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎస్.రామ శైలేజ 78 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి ఎం.మౌనిక 12 ఓట్లు
ఇతర స్వతంత్ర అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 5
నోట 1
చెల్లని ఓట్లు 03
మొత్తం 507 ఓట్లు పోల్ అయ్యాయి

**10వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. సుస్మిత 211 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. సుస్మిత 323 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఈ.సుజాత 98 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి వి. స్వాతి 101 ఓట్లు
నోట 2
చెల్లని ఓట్లు 16
మొత్తం 652 ఓట్లు పోల్ అయ్యాయి.

**11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.నవీన్ 129 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.నవీన్ 349 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బి.కుమారస్వామి 220 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి ఈ.వంశీ 37 ఓట్లు
నోట
చెల్లని ఓట్లు 7
మొత్తం 614 ఓట్లు పోల్ అయ్యాయి.

**12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు 21 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

అభ్యర్థి పోరిక రాజు 253 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.అశోక్ 146 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎస్.వెంకటేశ్వర్లు 232 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి సి హెచ్ బిక్షపతి 12
నోట 1
చెల్లని ఓట్లు 11
మొత్తం 655 ఓట్లు పోల్ అయ్యాయి.

**13వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ సాంబయ్య 70 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ సాంబయ్య 186 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సి హెచ్ వెంకటేష్ 102 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి సి హెచ్ రవి 116 ఓట్లు
సి పి యం పార్టీ అభ్యర్థి రత్న నిఖిల్ 16 ఓట్లు
డి ఎస్ పి పార్టీ అభ్యర్థి జేరిపోతుల కర్ణాకర్ 8 ఓట్లు
మొత్తం స్వతంత్ర అభ్యర్థులకు వచ్చినవి 125 ఓట్లు
నోట 1
చెల్లని ఓట్లు 8
మొత్తం 562 ఓట్లు పోల్ అయ్యాయి

**14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ మీర్జా 161 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిన్ మీర్జా 290 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.మంజుల 95 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి వై. లక్ష్మీ భవాని 129 ఓట్లు
స్వతంత్ర అభ్యర్థి 45 ఓట్లు
నోట 1
చెల్లని ఓట్లు 2
మొత్తం 562 ఓట్లు పోల్ అయ్యాయి.

**మూడవ రౌండ్ ఫలితాల వివరాలు**

**15వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ 140 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ 295 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిర్మల బండారు 155 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి రమ వలబోజు 10 ఓట్లు
స్వతంత్ర అభ్యర్థి గౌసియా ఎం ఏ 76 ఓట్లు
నోట 2
చెల్లని ఓట్లు 3
మొత్తం 541 ఓట్లు పోల్ అయ్యాయి.

**16వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ 25 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ 175 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైడిమల్ల భాస్కర్ 150 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి సూర్యదేవర విశ్వనాథ్ 52 ఓట్లు
ఇతర స్వతంత్ర అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 52
నోట
చెల్లని ఓట్లు 3
మొత్తం 440 ఓట్లు పోల్ అయ్యాయి.

**17వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారత్ కుమార్ గోనెల 23 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భారత్ కుమార్ 250 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇమ్మడి రాజు 227 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి ఎలుకతుర్తి శ్రీహరి 19 ఓట్లు
నోట
చెల్లని ఓట్లు 3
మొత్తం 499 ఓట్లు పోల్ అయ్యాయి

**18వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష 97 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష 300 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జక్కుల కోమల 203 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి నగరపు శైలజ 07 ఓట్లు
నోట 1
చెల్లని ఓట్లు 1
మొత్తం 512 ఓట్లు పోల్ అయ్యాయి

**19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడల ఓం ప్రకాష్ 4 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడల ఓం ప్రకాష్ 187 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అనుముల సురేష్ 183 ఓట్లు
బి జె పి పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి చింతలపూడి 124 ఓట్లు
నోట 2
చెల్లని ఓట్లు 6
మొత్తం 502 ఓట్లు పోల్ అయ్యాయి.

**20వ వార్డులో బి జె పి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ 38 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.**

బి జె పి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ 211 ఓట్లు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హత్కర్ ప్రశాంత్ 154 ఓట్లు
బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆంగోత్ సరిత 173 ఓట్లు
నోట 2
చెల్లని ఓట్లు 2
మొత్తం 542 ఓట్లు పోల్ అయ్యాయి

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ,ఆర్ డి ఓ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి–ఐక్యతకి మారుపేరుగా 49వ డివిజన్, పద్మావతి కాలనీ

- మాట ఇచ్చారు... మాట నిలబెట్టుకున్నారు...
- గెలిపిస్తామని చెప్పారు... గెలిపించారు
- ఇదే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం.
- సాగి సంతోష్ కుమార్‌కు ఘన విజయం



**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 13 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ —— పద్మావతి కాలనీ, శారద నగర్, బృందావన్ కాలనీ, మార్కండేయ కాలనీ ప్రజల తమ రాజకీయ పరిణతి, ఐక్యత, స్పష్టమైన నిర్ణయశక్తిని చాటిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాగి సంతోష్ కుమార్ కు ఘన విజయం అందించి, ప్రజల నమ్మకమే అసలైన శక్తి అని నిరూపించారు. ఈ విజయం కేవలం ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్యానికి అర్థం ఏమిటో తెలియజేసే స్పష్టమైన ప్రజా తీర్పుగా నిలిచింది.

ఈ ఎన్నికలకు ముందు నుంచే 49వ డివిజన్ రామగుండం రాజకీయాల్లో హాట్‌కేక్‌గా, కీలక కేంద్రంగా మారింది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల పునర్విభజన తర్వాత 49వ డివిజన్ జనరల్ స్థానంగా మారడం రాజకీయంగా దీనికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. గతంలో పనిచేసిన పాత రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయి, ఎవరి బలం ఎంత అన్నది మళ్లీ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే ప్రధాన పార్టీలతో పాటు ఆశావహులందరి చూపు ఈ డివిజన్‌పైనే కేంద్రీకృతమైంది.

ఎన్నికలకు ముందు పార్టీ కంటే ముందు 49వ డివిజన్ పేరు ఎక్కువగా వినిపించింది. టికెట్ కోసం సీనియర్ నాయకులు, కొత్త అభ్యర్థులు, మాజీ కార్పొరేటర్లు, తొలిసారి రాజకీయాల్లోకి వచ్చే వారు —— అందరూ ఈ డివిజన్‌ను కేంద్రంగా చేసుకుని ప్రయత్నాలు చేశారు. “జనరల్ డివిజన్ కావడంతో ఇదే సరైన అవకాశం” అన్న భావనతో ఆశావహుల సంఖ్య పెరిగింది. ఎవరి లెక్కలు పనిచేస్తాయో, చివరికి ఎవరికీ ప్రజల మద్దతు లభిస్తుందో అన్న ఉత్కంఠ ఎన్నికల వరకు కొనసాగింది. అయితే పోలింగ్ రోజు ప్రజలు అన్ని రాజకీయ అంచనాలకు స్పష్టమైన సమాధానం ఇచ్చారు. 49వ డివిజన్ (UR-జనరల్)లో మొత్తం ఓటర్ల సంఖ్య 2,852 కాగా, ఈ ఎన్నికల్లో 1,674 చెల్లుబాటు అయిన ఓట్లు నమోదయ్యాయి. ఇందులో 17 ఓట్లు తిరస్కరించబడగా, 8 NOTA ఓట్లు వచ్చాయి. అధికారిక ఫలితాల ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి సాగి సంతోష్ కుమార్ 713 ఓట్లు సాధించి అత్యధిక ఓట్లతో ఎన్నికయ్యారు. ఇతర అభ్యర్థుల విషయానికి వస్తే, AIFB అభ్యర్థి రాజు నాగూనూరి 428 ఓట్లు, BRS అభ్యర్థి పున్నం శశి కుమార్ 354 ఓట్లు, BJP అభ్యర్థి పాకాల నర్సింహ రెడ్డి 43 ఓట్లు, BSP అభ్యర్థి వేముల రాజేంద్ర ప్రసాద్ 17 ఓట్లు పొందారు. స్వతంత్ర అభ్యర్థులకు కలిపి 119 ఓట్లు వచ్చాయి. ఈ గణాంకాలు ప్రజలు ఎవరి నాయకత్వాన్ని విశ్వసించారో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఈ విజయం సాగి సంతోష్‌కుమార్ రాజకీయ ప్రయాణంలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. గతంలో ఆయన రెండు సార్లు కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓటమిని ఎదుర్కొన్నారు. అయినా రాజకీయంగా వెనక్కి తగ్గకుండా, ప్రజల మధ్యే ఉంటూ, సమస్యలపై స్పందిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఓటములను పాఠాలుగా మార్చుకుని, ప్రజలతో సంబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. మూడోసారి పోటీ చేసిన ఈ ఎన్నికల్లో ప్రజల నమ్మకాన్ని సంపూర్ణంగా పొందుతూ విజయం సాధించడం ఆయన పట్టుదల, సహనం, ప్రజలతో ఉన్న అనుబంధానికి నిదర్శనంగా మారింది. ప్రజలు నిజాయితీగా ప్రయత్నించే నాయకుడికి చివరకు అవకాశం ఇస్తారన్న విషయాన్ని ఈ గెలుపు మరోసారి రుజువు చేసింది. ఎన్నికల ప్రచార సమయంలో సాగి సంతోష్ కుమార్ ప్రజలతో నేరుగా మమేకమై, కాలనీ సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు వచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక అంశాలపై ప్రజలతో ప్రత్యక్షంగా చర్చించారు. “మీ సమస్యలే నా ప్రాధాన్యం, మీ నమ్మకానికి బాధ్యత వహిస్తాను” అనే హామీ ఇచ్చారు. ఆ మాటలకు విలువ ఇచ్చింది ప్రజలే.ఈ ఎన్నికల్లో 49వ డివిజన్‌లోని పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగులు, విద్యావంతులు ఒక్కతాటిపై నిలబడ్డారు. గ్రూపు రాజకీయాలు అభివృద్ధికి అడ్డంకి అవుతాయన్న విషయాన్ని గ్రహించి, ఐక్యతే అసలైన బలం అని నిరూపించారు. అందుకే ఈ విజయం ఒక వ్యక్తికే కాకుండా మొత్తం కాలనీ ప్రజలకు దక్కిన గెలుపుగా నిలిచింది. సాగి సంతోష్‌కుమార్ విజయం తో 49వ డివిజన్ లో అభివృద్ధికి కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందన్న ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఎన్నికలకు ముందు రాజకీయంగా కీలక కేంద్రంగా ఉన్న ఈ డివిజన్, ఇప్పుడు ప్రజల అంచనాలు, ఆశల కేంద్రంగా మారింది. రోడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతారన్న నమ్మకం కాలనీ వాసుల్లో కనిపిస్తోంది. మొత్తంగా చెప్పాలంటే, ఎన్నికలకు ముందు హాట్‌కేక్‌గా మారిన 49వ డివిజన్, ఇప్పుడు నమ్మకం, ఐక్యత, స్పష్టమైన ప్రజా తీర్పు అనే మాటలకు చిరునామాగా నిలిచింది.

# అశ్వారావుపేట పురపోరులో కాంగ్రెస్ ఘన విజయం

**అశ్వారావుపేట: ఫిబ్రవరి 13(డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ తరపున పోటీ చేసిన 22 మంది వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికీ అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన 22 మంది కౌన్సిలర్ అభ్యర్థుల విజయం సాధారణ విషయం కాదని, ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, పట్టుదల, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి వార్డ్‌లో 22 మంది వార్డ్ ఇన్చార్జులు సమన్వయంతో పనిచేసి ఇంటింటికీ తిరిగి పార్టీ విధానాలను, అభ్యర్థుల సేవలను ప్రజలకు వివరించారని, వారి కృషి వల్లే విజయం సాధ్యమైందని తెలిపారు. ప్రచార కార్యక్రమాల్లో రాత్రింబవళ్లు కష్టపడి, ప్రజల సమస్యలను వినిపించి, పరిష్కార హామీలు ఇచ్చిన విధానం ప్రజల్లో నమ్మకం పెంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు సమన్వయంతో ప్రచార వ్యూహాలు రచించి ప్రతి వార్డ్‌లో పార్టీ బలాన్ని మరింత పెంచారని ఎమ్మెల్యే కొనియాడారు. గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు తమ తమ గ్రామాల్లో పార్టీకి బలమైన మద్దతు సమీకరించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల నాయకులు సామాజిక వర్గాల మధ్య చైతన్యం తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమగ్రంగా పనిచేశారని తెలిపారు. యువతను ఆకర్షించడంలో యూత్ నాయకులు, సోషల్ మీడియా రాష్ట్ర మరియు మండల ఇన్చార్జులు విశేషంగా కృషి చేసి పార్టీ సందేశాన్ని విస్తృతంగా ప్రజలకు చేర్చారని అభినందించారు. గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ వ్యక్తిగత పనులను పక్కనబెట్టి పార్టీ విజయానికి కట్టుబడి పనిచేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి బూత్ స్థాయిలో ఏర్పాటైన బృందాలు ఓటర్లను చైతన్యపరిచి పోలింగ్ శాతం పెరగడానికి కృషి చేశాయని గుర్తుచేశారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని, మున్సిపాలిటీ అభివృద్ధికి ఇది కొత్త అధ్యాయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కులు, కాలనీల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే పారదర్శక పరిపాలన అందించడం, ప్రతి వార్డ్‌లో సమస్యలను వేగంగా పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. చివరగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఈ విజయం ఒక్క నాయకుడి కృషి కాదు... ప్రతి కార్యకర్త చెమట చిందించిన ఫలితం. మీ అందరి సహకారం, ఐక్యతతో అశ్వారావుపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇన్చార్జులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇంటింటికి తిరుగుతున్న అభ్యర్థి

- బిఆర్ఎస్ కౌన్సిలర్ ఉదయ జ్యోతి....



**అశ్వరావుపేట ఫిబ్రవరి 13 (డిడి9 వార్త)**

గెలిచిన అభ్యర్థులు అందరు విజయోత్సవ ర్యాలీలు చేసుకుంటుంటే ఈ అభ్యర్థి మాత్రం గెలిచిన ఎలాంటి ర్యాలీలు చేయడం లేదు... ఎలాంటి టపాసులు పేల్చడం లేదు... జనాన్ని పొగేసి ఎలాంటి ఊరేగింపు చేయడం లేదు... తనకు ఓటు వేసిన ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ధన్యవాదాలు చెప్పి వస్తున్నారు... అలాగని ఆవిడా ఏమి అల్లాటప్ప మనిషి కాదు... పట్టణంలో సుప్రసిద్ధ వైద్యురాలు...ఆవిడే డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి.. 14 వార్డ్ బి ఆర్ యస్ నుండి ఆఖరి నిమిషంలో సీట్ తెచ్చుకొని గెలిచారు. గెలిచాక అందరు ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలు చేస్తుంటే, ఈవిడ మాత్రం ఇంటింటికి తిరిగి తనకు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పుచున్నారు. ఆ ఇంటిలో పెద్దవారిని ఆశీసులు అడుగుచూ ముందుకి పోతున్నారు... గతంలో గెలిచే ముందు ఓట్లు కోసం రావడమే కాని గెలిచాక ఇంటికి వచ్చి నమస్కారం పెట్టడం అందరిని ఆచార్యానికి గురిచేస్తుందని పలువురు చేర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూక్య ప్రసాదరావు, నవీన్, ప్రముఖులు మిగిలినవారు పాల్గొన్నారు.



# జీవో ఎంఎస్ నెం 70 రద్దు చేయాలి

- GSP.ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్

**ఫిబ్రవరి 13 డి డి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం కొమరం భీం గ్రామంలో శుక్రవారం నాడు తాటి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో . గోండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. షెడ్యూల్ ఏరియాలలో అత్యధికంగా ఆదివాసీలు నివాసం మరియు భూమి మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తూ మరియు భూమి సమస్యలపై అనేక సమస్యలతో స్థానిక మొబైల్ కోర్టులను ఆశ్రయిస్తారని, అలాంటి మొబైల్ కోర్టును రద్దుపరిచి ఆర్డిఓ కి బదలాయించడంలో ఆదివాసులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని.. పాలక ప్రభుత్వం ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి మరియు భూమి సమస్యలపై ప్రత్యేకమైన కోర్టులకు ప్రత్యేక బడ్జెట్ మరియు రెగ్యులర్ జడ్జిని నియమించే విధంగా కృషి చేయాలని కోరారు. ఏజెన్సీలో ఉన్న మొబైల్ కోర్టుల్లో ఏ జి పి ఆదివాసులతో నియమించాలని అన్నారు. ఎల్ టి ఆర్ కేసులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడలాగే ఉన్నాయని, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఏజెన్సీ ప్రాంతాలు ఐటిడిఏకు అనుసంధానంగా ఉన్నటువంటి గ్రామాలు నుండి అనేక భూమి సమస్యలు వస్తున్నప్పటికీ వాటి పరిష్కారానికి ఐ టి డి పి ఓ ముక్తకంఠంతో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 70 జీవోను తక్షణమే రద్దు పరచి భద్రాచలం మొబైల్ కోర్టు యధావిధిగా కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రెగ్యులర్ జడ్జిని నియమించి ఏజెన్సీ ప్రాంత ఆదివాసుల భూ సమస్యలు పరిష్కారానికి మార్గం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య,రాజేష్,సమ్మయ్య, భీమయ్య,పాల్గొన్నారు.

# 10వ వార్డు కౌన్సిలర్‌గా నీరేటి రజిని క్రాంతి విజయం

**జనగాం ఫిబ్రవరి 13(డిడి 9 వార్త) బ్యూరో**



జనగాం మున్సిపాలిటీలో 10వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి నీరేటి రజిని క్రాంతి ఘన విజయం సాధించారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందుతూ ఆమె స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నీరేటి రజిని క్రాంతి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 10వ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె విజయాన్ని ఘనంగా జరుపుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పని చేయాలని ఆకాంక్షించారు.

# కరక గూడెంలో సంత ప్రారంభం

- **సర్పంచ్ శ్రీమతి సుజాత చేతుల మీదుగా సంతకు శ్రీకారం**
- **ప్రతి శుక్రవారం సంత నిర్వహణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వినతి**
- **గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సంత వేదిక**



**కరకగూడెం ఫిబ్రవరి 14 (డిడి 9 వార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం సంత ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పోలే బోయిన సుజాత మరియు ఉప సర్పంచ్ బుడగం రాము చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, స్థానిక వ్యాపారులు, మీడియా మిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలే బోయిన సుజాత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా సంత ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని. ప్రతి శుక్రవారం సంతను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని స్థానిక రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశం కల్పించడమే ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. మధ్యవర్తుల సమస్య లేకుండా రైతులకు లాభదాయక ధరలుతో నిత్యవసర వస్తువులు మరియు కూరగాయలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ బుడగం రాము మాట్లాడుతూ చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలు ఈ సంతను సద్వినియోగం చేసుకోవాలని స్థానికంగా లభించే కూరగాయలు, పండ్లు, మరియు గృహపయోగ వస్తువులను కొనుగోలు చేసి గ్రామ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడాలని కోరారు .అలాగే గ్రామ పెద్దలు కూడా సంత నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సంత ప్రారంభంలో గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది ప్రతి శుక్రవారం గ్రామ ప్రజలు సంతను సద్వినియోగం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు




# శాస్త్రీయ దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యం

- **విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి. రమేష్**

**భద్రాచలం, ఫిబ్రవరి 13 (డిడి9 వార్త)**
మానవజాతి అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరిలో వైజ్ఞానిక దృక్పథం పెంపొందాలని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రజా శాస్త్రవేత్త టి. రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులకు 'ప్రకృతి రాజ్యాంగం సైంటిఫిక్ టెంపర్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ప్రకృతి వైజ్ఞానిక యాత్రకు విశేష స్పందన ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. 'ప్రకృతిని, వైజ్ఞానిక దృక్పథాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో జనవరి 27న సోమశిలలో ప్రారంభమైన 'ప్రకృతి వైజ్ఞానిక యాత్ర' ది నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందన్నారు. ఫిబ్రవరి 28 వరకు సాగే ఈ యాత్ర శుక్రవారం భద్రాద్రి జిల్లాకు చేరుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మూఢనమ్మకాలను వీడాలి నేటి ఆధునిక కాలంలో మనిషి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నా, మూఢనమ్మకాలు మాత్రం వెన్నంటే ఉండటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతి విషయాన్ని ప్రశ్నించడం మరియు తార్కికంగా ఆలోచించడం ద్వారానే నిజమైన జ్ఞానం సిద్ధిస్తుందని సూచించారు. అప్పుడే సరైన నిర్ణయాలు తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రతినిధి జాన్ మిల్టన్, బాటనీ విభాగం అధ్యాపకురాలు నాగ సమీరా, విజ్ఞాన దర్శిని నాయకులు రాజేశ్వరావు, వెంకట్ ఉలవల, సత్య, అప్పారావు, సత్యనారాయణ, పోలీస్ ప్రసాద్, కృష్ణ, విజయ్, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు కన్ను, శరీర మరియు అవయవ దాన ప్రోత్సాహక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు హాజరయ్యారు.

# బుద్వేల్ లో కోట్లాది రూపాయల సీసీ రోడ్లకు శంకుస్థాపన

- **మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట**
- **రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 13(డిడి 9వార్త)**
నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధి బుద్వేల్ లోని న్యూగ్రీన్ సిటీ కాలనీలో సుమారు 49 లక్షలు, గ్రీన్ సిటీ బస్సు స్టాండ్ నుండి కృష్ణ కాలనీ మెయిన్ రోడ్డు వరకు 138 లక్షలు,అల్వాన్స్ నుండి మోహన్ ప్రియా అపార్ట్మెంట్స్ వరకు 15.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నమని పేర్కొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చిన వెంబడే అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని,అధికారులకు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరని డేవిడ్,రగడంపల్లి శ్రవణ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, పలుగుచెరువు మహేష్, నందిగామ నర్సింహా,పంబాల రాజు,ఆనంద్ గౌడ్,స్థానిక నివాసితులు,అధికారులు పాల్గొన్నారు..

## వెంకటాపూర్ మండలంలో మద్యం దందా... నిబంధనలకు పాతర

# ప్రజల జేబులకు గండం!

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
వెంకటాపూర్ మండలంలో మత్తు పానీయాల విక్రయం గుట్టుచప్పుడు కాకుండా గందరగోళానికి దారి తీస్తోందన్న ఆరోపణలు మండల ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. అధికారికంగా రెండు లైసెన్స్ షాపులు ఉన్నప్పటికీ—ఒకటి లక్ష్మీదేవిపేటలో, మరొకటి వెంకటాపూర్ మండల కేంద్రంలో—ఇద్దరు యజమానులు కుమ్మక్కై మండల కేంద్రంలోనే ఒకేచోట వ్యాపారం చేస్తున్నారనే ప్రచారం జోరందుకుంది.

**అధిక ధరల దందా – "3 పువ్వులు 6 కాయలు"గా విక్రయం**

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా ఎక్కువకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల రూపంలో అక్రమ విక్రయం విస్తరించి, ఒక్కో బాటిల్‌పై రూ.30-40 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. తాగుడుకు బానిసైన వారు పరిస్థితుల దృష్ట్యా కొనక తప్పని స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**లక్ష్మీదేవిపేట ప్రజల ఇబ్బందులు**

లక్ష్మీదేవిపేటలో షాపు లేకపోవడంతో అక్కడి ప్రజలు 6 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వెంకటాపూర్‌కు రావాల్సి వస్తోంది. రాకపోకల పెట్రోల్ ఖర్చు అదనపు భారం అవుతోందని, తిరిగి లక్ష్మీదేవిపేటలోనే షాపు పునఃప్రారంభించాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఈ వార్త ఆనోట ఈనోట వైరల్ అవుతోంది.

**నియమాల పర్యవేక్షణ ఎక్కడ?**

నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహించడం, అధిక ధరలకు అమ్మడం వంటి ఆరోపణలపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు, మండల యంత్రాంగం స్పందించాలనే డిమాండ్ పెరుగుతోంది. ఎక్కువ జనాభా ఉన్న మండలంగా ఉండటంతో రోజుకు లక్షల్లో వ్యాపారం జరుగుతుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే ఆ లాభాల భారం మాత్రం కొనుగోలుదారుల జేబుల మీద పడుతోంది.

**ప్రజల డిమాండ్**

ప్రభుత్వ ధరలకు మాత్రమే విక్రయం జరగాలి

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

లక్ష్మీదేవిపేటలో షాపు పునఃప్రారంభించాలి

అధిక ధరల వసూళ్లపై విచారణ చేపట్టాలి



మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు: నియమాలు కాగితాలపైనేనా? లేక అమలులోనూ ఉంటాయా?

సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ దందాను అరికట్టకపోతే, ప్రజా ఆందోళనలు మరింత ఉధృతం అయ్యే అవకాశముంది.

# శివరాత్రి వేడుకలకు శివాలయం సిద్ధం — ప్రత్యేక పూజలు

- **నిర్వహిస్తున్న కోలగట్ల నరేష్ రెడ్డి దంపతులు**



**మంగపేట, ఫిబ్రవరి 13డీడీ9వార్త**

మంగపేట మండలం లోని ప్రసిద్ధ శివాలయం మహాశివరాత్రి వేడుకలకు పెద్ద ఎత్తున ముస్తాబవుతోంది. ఉత్సవాల సందర్భంగా ఆలయం ప్రత్యేకంగా అలంకరించబడింది మరియు రాత్రి నాటికి జరిగే ప్రత్యేక పూజలు, జాగరణ కార్యక్రమాల కోసం అంతా సిద్ధమవుతున్నారు. గ్రామంలోని ప్రధాన నాయకుల్లో ఒకరుగా సేవలు చేసే ఆలయ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి మరియు ఆయన కుటుంబం ఈ శివరాత్రి ప్రసంగాల సందర్భానికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. నరేష్ రెడ్డి దంపతులు స్వచ్ఛందంగా లింగార్చన, రుద్రాభిషేకం, దేవుడి ప్రతిమలపై పుష్పాలంకారాలు, అధ్యాత్మిక గీతాలతో కూడిన ప్రార్థనలు మరియు భజన కార్యక్రమాలకు ముందుండగా, శివరాత్రి రాత్రి మొత్తం ప్రత్యేక జాగరణ కూడా నిర్వహించారు.

పూజా కార్యమయంలో పెద్ద ఎత్తున పాల్గొంటున్న భక్తులకు ఆయా పూజాక్రియలు సుగమంగా జరిగేలా నరేష్ రెడ్డి దంపతులు organisator గా వ్యవహరిస్తున్నారు. వారు అందించిన విడదీయలేని సేవల వల్ల శివాలయం పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దీన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

శివతాండవానికి సిద్ధంగా ఉండేందుకు ఆలయ కమిటీ తో పాటు సిబ్బంది, యువజన సంఘాలు కలిసి కార్యాచరణలు చేపట్టాయి. భక్తుల కోసం భోజనం, తాగునీటి సేవలు మరియు అయుధాలతో కూడిన భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా ప్లాన్ చేశారు.

ఈ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు, కార్యక్రమ నిర్వాహకులు శ్రద్ధగా పనిచేస్తున్నారు. శ్రీ శివశంభో దేవుణ్ణి స్మరిస్తూ ఉత్సవాల మహోన్నత వాతావరణం గ్రామంలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది.



# గిరిజన సంస్కృతికి అద్దం పడుతున్న ట్రైబల్ మ్యూజియం

- **ఐటీడీఏ పీఓ బి. రాహుల్‌కు 'విజ్ఞాన దర్శిని' బృందం అభినందనలు**

**భద్రాచలం, ఫిబ్రవరి 13 డిడి9 వార్త**

భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజనుల విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలకు ప్రతిబింబంగా నిలుస్తోందని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ కొనియాడారు. శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించిన అనంతరం, విజ్ఞాన దర్శిని బృందం ఐటీడీఏ ప్రాంగణంలోని మ్యూజియంను సందర్శించింది.

ఈ సందర్భంగా మ్యూజియంలోని గిరిజన చిత్రపటాలు, పురాతన పనిముట్లు మరియు కళాఖండాలను వారు ఆసక్తిగా తిలకించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న గిరిజన జీవన విధానాన్ని నేటి తరానికి తెలిసేలా అద్భుతంగా తీర్చిదిద్దిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణ వ్యాప్తంగా విజ్ఞాన దర్శిని నేచురల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వైజ్ఞానిక యాత్ర'లో భాగంగా భద్రాచలం వచ్చినట్లు ఆయన తెలిపారు. "మ్యూజియంలోని ప్రతి ప్రదర్శన వస్తువు గురించి తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వివరాలు పొందుపరచడం వల్ల పర్యాటకులకు పూర్తి అవగాహన కలుగుతోంది. గిరిజన చరిత్రను కాపాడటంలో ఈ మ్యూజియం కీలక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. మ్యూజియం సందర్శకులకు స్పష్టమైన సమాచారాన్ని అందిస్తున్న నిర్వాహకుల తీరును ఈ సందర్భంగా బృందం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు డీఎస్ఓ ప్రభాకర్ రావు, వీరాస్వామి, మాధవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో మెడిసిన్స్, సైకిల్స్ పంపిణీ

**చర్ల, ఫిబ్రవరి 13(డిడి 9 వార్త)**

చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గడ్ లోని బీజాపూర్ జిల్లా, ఊసురు మండల పరిధిలోని భీమవరంలో సీఆర్పీఎఫ్, E 81 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లంపేట, చిన్న ఊట్లపల్లి, భీమవరం గ్రామాలకు చెందిన నిరుపేద ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఆర్పీఎఫ్, E 81 బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి 81 బెటాలియన్ కామాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్, సెకండ్ ఇన్ కమాండెంట్ దేవేంద్ర సింగ్ కేశవ్, కోబ్రా బెటాలియన్ 206, సెకండ్ ఇన్ కమాండెంట్ 81 బెటాలియన్ హిమానుష్ ప్రసాద్, డాక్టర్ దామోదర్ సింగ్ 81 బెటాలియన్ శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు గ్రామాల ఆదివాసీల విద్యార్థులకు లాటరీ పద్ధతిలో 25 మందికి సెకండ్ ఇన్ కమాండెంట్ హిమానిష్ ప్రసాద్ చేతుల మీదుగా ఆదివాసీ విద్యార్థులకు సైకిళ్లు, మందులు,దుస్తులు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీలందరికీ డాక్టర్ దామోదర్ సింగ్ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఇన్ కమాండెంట్ కమాండెంట్ హిమానుష్ ప్రసాద్ మాట్లాడుతూ భీమారం గ్రామంలో క్యాంప్ ఏర్పాటు చేసి సంవత్సరం గడిచిందన్నారు. క్యాంప్ ఏర్పాటు చేయకముందు ఈ గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం గాని, రోడ్లు గాని మంచినీటి సదుపాయాలు లేక ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. క్యాంపులు ఏర్పాటు చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు రోడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించిందన్నారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో గ్రామాల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు అందించామని, అలాగే గ్రామంలోని కొంతమందికి సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని గ్రామాల్లోని యువత కోసం డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసులు తయారు చేసే యంత్రాలను త్వరలో అందించనున్నామని తెలిపారు. అలాగే గ్రామాల్లోని రైతులుకు పుట్టగొడుగుల పెంపకం పై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని తెలిపారు.





# సైడుబర్మ్‌ల పేరుతో నిధులు దుర్వినియోగం

- **మేడారం జాతరకు భక్తుల కోసం చేపట్టిన పనుల్లో నిర్లక్ష్యం**
- **గ్రావెల్కు బదులుగా నాసిరాక మట్టి వినియోగం**
- **తాడ్వాయి నుంచి ఇమ్మడిగూడెం వరకు ఇదే తంతు**

**ఏటూరునాగారం క్రైం,ఫిబ్రవరి 13,(డిడి9 వార్త ):**

మేడారం జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టిన రోడ్డు సైడుబర్మ్ పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జాతర సమయంలో వేలాది మంది భక్తులు మేడారం ప్రాంతానికి తరలివస్తారు. వారి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆర్ & బి శాఖ ద్వారా నిధులు మంజూరు చేసి, రోడ్ల ఇరువైపుల మట్టి, మోరంపోసే పనులు చేపట్టింది.

అయితే కాంట్రాక్టర్ నాణ్యతలేని మట్టిని ఎక్కడికక్కడ పోసి వదిలేశాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యమైన మోరంపోయాల్సిన చోట అడవిలో లభ్యమయ్యే గ్రావెల్ ను ఉపయోగించకుండా నాసిరకమైన దుమ్మును మట్టితో పనులు పూర్తి చేశారని స్థానికులు చెబుతున్నారు.

**దుమ్మే దుమ్ము... ప్రయాణికులకు ఇబ్బందులు**

తాడ్వాయి నుంచి నాంపల్లి, అక్కడి నుంచి బంజరఎల్లాపురం, ఇమ్మడిగూడెం వరకు రోడ్డుకు కొన్ని చోట్ల మాత్రమే మట్టి పోసి వదిలేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పెద్ద వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు రోడ్డుదిగితే దుమ్ము మబ్బుల్లా ఎగురుతోంది. ముఖ్యంగా బైక్‌లు, ఆటోలలో ప్రయాణించే వారికి కళ్లలో దుమ్ము పడుతూ తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. గతంలో ఈ రోడ్డుపై వేసిన చిప్స్ పనులు కూడా సరిగా లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. నాగార్జునసాగర్ యంత్రాలతో దున్నిన తర్వాత రాళ్లు పైకి లేచినా, వాటిని సరిచేయకుండా అలాగే వదిలేశారని ఆరోపిస్తున్నారు.

**అధికారులు – కాంట్రాక్టర్ కుమ్మక్కు?**

ఈ పనులను కనీసం సంబంధిత శాఖ అధికారులు పరిశీలించకపోవడం శోచనీయమని ప్రజలు అంటున్నారు. నాణ్యతలేని పనులు చేసి ప్రభుత్వ నిధులను దుబారా చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జాతరకు వచ్చే భక్తుల భద్రత, సౌకర్యం దృష్ట్యా వెంటనే పనులను నాణ్యతతో పునఃసమీక్షించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డు సౌకర్యం భక్తులకే కాదు... ఆ ప్రాంత ప్రజల దైనందిన జీవితానికీ కీలకం. నాణ్యత లేకుండా చేసిన పనులు ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# తొర్రూరు ప్రజలు ఘన విజయం అందించారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

- **అధికార పార్టీకి చేజారిన తొర్రూరు మున్సిపాలిటీ – రాజకీయాల్లో సంచలనం**




**పాలకుర్తి ఫిబ్రవరి 13(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డులకు గాను 9 వార్డులు బీఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది అధికార కాంగ్రెస్ 7 వార్డులకు పరిమితం అయింది అధికార పార్టీ మీద ప్రజలలో కొంత వ్యతిరేకత ఉండటం బీఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం ఇవన్నీ కలిసి ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీకి విజయాన్ని చేకూర్చాయి ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి లభించిన విజయం అని అధికార పార్టీ దుష్ప్రచారాలను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. తొర్రూరు అభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ విజయంతో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పార్టీ కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు

మరోవైపు అధికార పార్టీ నాయకులు ఓటమికి గల కారణలను పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

తొర్రూరు పట్టణ రాజకీయాల్లో ఈ మార్పు భవిష్యత్తులో ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి



## బుచ్చంపేట గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహణ

**మంగపేట ఫిబ్రవరి 13డీడీ 9వార్త**

ములుగు జిల్లా పరిధిలోని బుచ్చంపేట గ్రామంలో గ్రామ సభను స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ సభకు గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్థులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధుల కింద గ్రామానికి మంజూరైన రూ. 2,57,651 వినియోగంపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. తాగునీటి సదుపాయాల మెరుగుదల, అంతర్గత రహదారుల మరమ్మతులు, కాలువల శుభ్రపరిచే పనులు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రతిపాదనలు వచ్చాయి. అందుబాటులో ఉన్న నిధులను పారదర్శకంగా, గ్రామ అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. గ్రామస్థులు తమ సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం కల్పించడంతో సభ సార్థకంగా సాగిందని తెలిపారు. అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి మరియు కారోబర్ లక్ష్మణ్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పారు కడియం శ్రీహరి

మొట్ట మొదటి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచి పోతుంది

*ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారు.

మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నాం

ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోను

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు వెళ్తాం.....

నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండ

100కోట్లతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తా

ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

*అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు



ప్రతిపక్షాలకు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఓటతోనే తగిన బుద్ధి చెప్పారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు.

మొట్ట మొదటి స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 18స్థానాలకు 13స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18వార్డులకు 13వార్డుల లో విజయం సాధించి సంపూర్ణ మెజారిటీ తో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లో 70శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసిన చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు వెళ్ళానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి మరో 50కోట్ల నిధులు మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రానున్న రెండేళ్లలో 100కోట్లతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తానని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ వార్డులో అభివృద్ధి పనులకు 2కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్దతో అడిగిన వేంటేనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం విశేష కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించిన మున్సిపాలిటీ ప్రజలకు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన కాంగ్రెస్ జిల్లా గ్రంధాలయ చెర్మన్ మారుజోడు రాంబాబు జనగామ పార్టీ ఉపఅధ్యక్షలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మరియు పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్‌రే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహణ

- **129 మందికి పరీక్షలు – 37 మంది టిబి అనుమానితుల గుర్తింపు**

**వాజేడు ఫిబ్రవరి 13 (డీడీ9 వార్త):**

అయ్యావారిపేట గ్రామంలోని MPPS పాఠశాలలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్‌రే స్క్రీనింగ్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

ఈ శిబిరంలో మొత్తం 129 మందికి చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించగా, అందులో 37 మంది టిబి మరియు టిబి యేతర అనుమానితులను గుర్తించారు. గుర్తించిన వారికి వెంటనే తదుపరి నిర్ధారణ పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా HEO పి. వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ, "క్షయ రహిత సమాజం లక్ష్యంగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. టిబి లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలి. ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి" అని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా క్షయ నివారణ అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ మొబైల్ ఏఐ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డయాబెటిస్, హైపర్ టెన్షన్, జ్వరం, దగ్గు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఆధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా కేవలం 5 నిమిషాల్లో ఎక్స్‌రే ఫలితాలు అందుబాటులోకి వస్తున్నాయని అధికారులు వివరించారు.

ఈ కార్యక్రమంలో TB అలర్ట్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ టి. రాజు, ఎక్స్‌రే టెక్నీషియన్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది హెచ్‌ఏ శారద, తిరుపతి, శ్రీను, ఆశా వర్కర్లు, 102 సిబ్బంది సురేష్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువత సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.






## "క్రీడా మైదానంలో అక్రమ కట్టడాలు

# ప్రైవేట్ వ్యక్తుల ఇష్టారాజ్యం"

- **ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ ఆధిపత్యం?**

**మంగపేట, ఫిబ్రవరి 13డీడీ 9వార్త**

గ్రామ యువత క్రీడాభివృద్ధి కోసం కేటాయించిన క్రీడా మైదానంలో అక్రమ కట్టడాలు చేపడుతున్నారని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యక్తులు "ఊరికి మేమే రాజులం, మేమే మంత్రులం" అన్నట్లుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా పనులు ప్రారంభించారని ఆరోపిస్తున్నారు. క్రీడా మైదానంగా ప్రభుత్వమే ప్రత్యేకంగా కేటాయించిన భూమిలో, మరోరకమైన కట్టడాలకు అనుమతులు ఎలా ఇస్తారంటూ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఒకే ప్రభుత్వ స్థలాన్ని రెండు విధాలుగా ఉపయోగించేందుకు ఎలా అనుమతి ఇచ్చారనే విషయంపై స్పష్టత లేదని వారు అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో యువతకు క్రీడా వసతులు కల్పించాలనే ఉద్దేశంతో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తుంటే, అలాంటి స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం ప్రభుత్వ ఉద్దేశాలకే విరుద్ధమని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, గ్రామ సెక్రటరీకి గానీ, సంబంధిత ప్రభుత్వ అధికారులకు గానీ ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ కట్టడాలు చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. గ్రామ పంచాయితీ కార్యదర్శి పనులు ఆపాలని స్పష్టంగా వారించినప్పటికీ, ఆ సూచనలను పట్టించుకోకుండా కొందరు బడా బాబులు నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని, క్రీడా మైదానాన్ని యథాతథంగా కాపాడాలని, అక్రమ కట్టడాలను అక్కడి నుండి తొలగించి స్థలానికి విస్తరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.